"హేవండోయ్..." హాల్లోకి వస్తూ పిలిచింది సీతామాలక్ష్మి.

"ఏంటి...?" న్యూస్‌పేపర్ చదువుతూ కులాసాగా కాళ్లూగిస్తూ ప్రశ్నించాడు అప్పారావ్.

"నేను వచ్చడి చెయ్యాలనుకుంటున్నా గానీ... ఓసారి ఆ పేపరలా పడేసి ఇలా రండి..."

"బాబోయ్..." గట్టిగా కేకెట్టి, న్యూస్‌పేపర్ పక్కకి పారేసి సోఫాలోంచి లేచి వీథిలోకి పరుగు తియ్యబోయాడు అప్పారావ్.

సీతామాలక్ష్మి నెత్తి కొట్టుకుంది.

"ఖర్మ... పచ్చడి చెయ్యాలనుకుంటుంది మిమ్మల్ని కాదండీ బాబూ..." అరుస్తూ అంది.

అప్పారావ్ పరుగాపి వెనక్కి తిరిగి చూసి "నిజ్జంగా?... తల్లితోడూ?!" అన్నాడు.

"నిజంగానే అంటున్నా... ఒట్టు..." అంది సీతామాలక్ష్మి నవ్వుతూ.

ఆమె మొహంలోని నవ్వు చూసి కాస్త ధైర్యం వచ్చిన అప్పారావ్ మెల్లిగా ఆమెవైపు అడుగులు వేస్తూ "అలాగైతే పరీక్షలకి సరిగా చదవనందుకు చంటాడ్ని పచ్చడి చేస్తానంటున్నావా?... హిహిహి?..." అని అడిగాడు.

"అదేం కాదు లెండి... ఈవేళ ఉగాది కదా... నేను ఉగాది పచ్చడి చెయ్యాలనుకుంటున్నా గానీ మీరు కాస్త బయటికెళ్లి కాస్త వేపవువ్వు తీసుకురండి..."

"ఓ... అదెంతపని... చిటికెలో తెస్తా... మరి ఉగాది పచ్చడి చెయ్యడానికి కావల్సిన మిగతా సరుకులున్నాయా?..." అడిగాడు అప్పారావ్.

"అన్నీ ఉన్నాయ్.... ఒక్క వేప పువ్వు తప్ప!" చెప్పింది సీతామాలక్ష్మి.

"ఇదిగో... అయిదు నిముషాల్లో ఓ బుట్టడు వేపవువ్వు తెస్తా..." హుషారుగా అన్నాడు అప్పారావ్.

"బుట్టడు అక్కర్లేదు.. కాసిన్ని తెండి చాలు..."

"వాయ్యప్.... " అండు వీథిలోకి పరుగు తీశాడు అప్పారావ్.




# హావ్వారే..... హావ్వా...

కాలనీలోని అన్ని సందుల్లో తిరిగాడు అప్పారావ్... ఎవరింట్లోనైనా వేపచెట్టుగానీ కనిపిస్తుందేమోనని. ఊహు!... ఒక్క యింట్లోకూడా వేపచెట్టు కనిపిస్తే ఒట్టు. అప్పటికే అతను యింటినుంచి బయటికొచ్చి గంట అయ్యింది. ఎండకి అతని శరీరం చెమటతో తడిచిపోయింది.

ఇలా లాభం లేదని తన ఎదురుగా వస్తున్న పదేళ్ల కుర్రాణ్ని అడిగాడు అప్పారావ్.

"చూడు బాబూ... ఇక్కడెక్కడైనా వేప వువ్వు దొరుకుతుందా?..."

ఆ అబ్బాయ్ అప్పారావ్ వంక వింతగా చూశాడు.

"వేపవువ్వా?... అలాంటి వువ్వుకూడా ఉంటుందా అంకుల్?... నేను గులాబీ వువ్వు, మల్లెవువ్వు, చామంతి వువ్వు... ఇలాంటివాటిగురించి విన్నాగానీ... వేపవువ్వు గురించి విన్లేదే?!..."

"ఉంటుందిలే బాబూ... దాంతో ఉగాది పచ్చడి చేస్తారు..." వెర్రినవ్వు నవ్వుతూ అన్నాడు అప్పారావ్.

"ఉగాది పచ్చడా?... అలాంటి పచ్చడి కూడా ఒకటుందా?... అలాగైతే ఓపని చెయ్యండంకుల్... ఈ పక్క సందులో ఆవకాయ, మాగాయలాంటి పచ్చళ్లు అమ్మే షాపొకటుంది... ఉగాది పచ్చడి అంటున్నారు కాబట్టి అక్కడ అడగండి..." అని రివ్వున పరుగు తీశాడు ఆ కుర్రాడు.

"ఏంటో... ఈ కాలం కుర్రాళ్లకి స్టార్ టీవీలూ, కంప్యూటర్లూ, ఇంటర్‌నెట్‌లూ గురించి తెలుసుగానీ ఉగాది పచ్చడి గురించి తెలీదు..." అని సణుక్కుంటూ ముందుకెళ్లాడు.

ఓ నాలుగడుగులు నడిచాక ఓ పెద్దమనిషిని అడిగితే వేపవువ్వు మెయిన్‌బజారులో దొరుకుతుందని చెప్పాడు.

"అమ్మో... అంతదూరమా?..." అనుకున్నాడు అప్పారావ్.

మెయిన్‌బజార్ అక్కడికి నాలుగు కిలోమీటర్ల దూరంలో ఉంది. అప్పారావ్ అక్కడికి ఆటో ఎక్కి వెళ్లాడు. మెయిన్‌బజార్లో దాదాపు పదిమంది ఆడాళ్లు నేలమీద వర్సగా కూర్చుని వేపవువ్వు అమ్ముతున్నారు.

ఆ వేపవువ్వు కొనడానికి అక్కడ బోలెడంతమంది జనం మూగారు. అప్పారావ్ ఓ ఆడమనిషి దగ్గర ఆగి.. "ఇదిగో... వేపవువ్వు ఎలాగిస్తావ్?" అని అడిగాడు.

"ఎన్ని వువ్వులు కావాలె?.." గీరగా చూస్తూ అడిగింది ఆమె.

"ఎన్ని వువ్వులేంటి... ఓ అయిదారు రెమ్మలు కావాలి! ..."

"గట్ల ఇవ్వర్.. వువ్వులు లెక్క ఇస్తాం... రూపాయికి నాలుగు వువ్వులు!..." అంది ఆమె.

"ఏంటీ?... ఈ బుల్లిబుల్లి వేపవువ్వులు రూపాయికి నాలుగా?!..."

"అవ్ మల్ల... గీవట్నంల ఇవి యాడ దొర్కుతాయ్?... చెప్పు ఎన్ని రూపాయల్వి కావాల?..." అడిగింది.

అప్పారావ్ నోరు తెరిచాడు

(నీతి: సిటీలో ఉగాది పచ్చడి చేయడం కష్టము)

